## మేడారం జాతరకు కేంద్రం నిధుల కేటాయింపు

హైదరాబాద్,ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన ఆదివాసీ జాతరైన మేడారం జాతరకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటయించింది. మేడారం జాతర నిర్వహణకు కేంద్రం రూ.3 కోట్లు ప్రకటించింది. కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి శుక్రవారం మీడియాకు ఈ విషయాన్ని వెల్లడించారు. తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మేడారం జాతరకు కేంద్ర ప్రభుత్వం రూ. 3 కోట్ల నిధులు కేటాయించిందని ఆయన తెలిపారు. కాగా, వనదేవతలు సమ్మక్క, సారలమ్మల మేడారం జాతర నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.75 కోట్ల నిధులు కేటాయించింది. జాతర నిర్వహణను చూసే వివిధ శాఖలకు ఈ ప్రత్యేక నిధులు కేటాయిస్తూ ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.కాగా, ప్రభుత్వం మేడారం జాతర నిర్వహణకు ఏర్పాట్లన్నీ చేసింది. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని టీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసింది. వివిధ కారణాల వల్ల జాతరకు వెళ్లలేని భక్తులు సైతం వనదేవతలకు మొక్కులు తీర్చుకునేందుకు రాష్ట్ర దేవాదాయ శాఖ అవకాశం కల్పించింది.

# అగ్రనేత

TELTEL/2015/66279

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి సంపుటి: 09 సంచిక :05 ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ తేది: ఆదివారం 18-02-2024 పేజీలు:4 వెల: 2.00

## కాంగ్రెస్ నేతలతో ఈటల ఆసక్తికర భేటీ అందుకేనా?



హైదరాబాద్,తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు ముగిసిపోయాయి. దీంతో ఇప్పుడు అన్ని పార్టీలు వచ్చే పార్లమెంటు ఎన్నికలపై దృష్టి సారించాయి. తెలంగాణలో 17 లోక్ సభ స్థానాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో వీలైనన్ని స్థానాలను తమ ఖాతాలో వేసుకోవడానికి అన్ని పార్టీలు ఉవ్విళ్లూరుతున్నాయి. ముఖ్యంగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటంతో వివిధ పార్టీల నేతలు ఆ పార్టీలో చేరడానికి మొగ్గు చూపుతున్నారు. వివిధ సర్వేలు కూడా కాంగ్రెస్ పార్టీయే అత్యధిక ఎంపీ సీట్లను కొల్లగొడుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయా పార్టీల నేతలు కాంగ్రెస్‌లో చేరడానికి క్యూ కడుతున్నారు. ఇప్పటికే బీఆర్ఎస్‌కు చెందిన పలువురు జెడ్పీ చైర్మన్‌లు, ముఖ్య నేతలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు బీజేపీ నేతలు కూడా కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమవుతున్నారని. తాజాగా బీజేపీ ముఖ్య నేత, మాజీ మంత్రి ఈటల రాజేందర్‌లో చేరేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారని అంటున్నారు. ఆయన తాజాగా పలువురు కాంగ్రెస్ నేతలతో భేటీ కావడం లేదని అంటున్నారు. వాస్తవానికి అసెంబ్లీ ఎన్నికల ముందే ఈటల రాజే ందర్ పార్టీ మారతారని వార్తలు వచ్చాయి. అయితే ఆయన బీజేపీ తరపునే గజ్వేల్, హుజురాబాద్ నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరి మల్కాజిగిరి లేదా కరీంనగర్ లోక్ సభా స్థానాల నుంచి పోటీ చేయడానికి ప్లాన్ చేసుకుంటున్నారని టాక్ నడుస్తోంది. ! ఈ నేపథ్యంలో తాజాగా ఈటల రాజేందర్.. కాంగ్రెస్ నేతలు.. పట్నం మహేందర్, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయాలతోపాటు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు చర్చనీయాంశాలు. కాగా బీఆర్ఎస్ నేతలు పట్నం మహేందర్ రెడ్డి, వికారాబాద్ జెడ్పీ చైర్ పర్సన్ సునీతా మహేందర్ రెడ్డి, హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫకృద్దీన్ కూడా కాంగ్రెస్‌లో చేరిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈటల రాజేందర్ కూడా బీఆర్ఎస్ నేతల బాటలోనే హస్తం గూటికి చేరుకోవచ్చని ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఈటల పార్టీ మారుతారా? ఎంపీ ఎన్నికల బరిలో నిలుస్తారా? అనేది ఆసక్తికరంగా మారింది. ఇక, వీరి భేటీకి సంబంధించిన ఫొటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## కారు..కమలం కలిసికట్టుగా..కాంగ్రెస్ పై పోరుకు రెడీ!?

హైదరాబాద్,తెలంగాణలో రెండు పార్టీలో లోక్ సభ ఎన్నికలలో విజయం కోసం తెగ కష్టపడిపోతున్నాయి. రాష్ట్రంలో ఎలాగైనా 17 లోక్ సభ స్థానాల్లో అత్యధిక స్థానాల్లో విజయం సాధించి, రాష్ట్రంలో ఉనికి చాటుకోవాలని తెగ తాపత్రయపడుతున్నాయి. ఈ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగి, ఆ ఎన్నికలలో కాంగ్రెస్ విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి నిండా మూడు నెలలు కూడా కాలేదు. అసెంబ్లీ ఎన్నికల విజయంతో కాంగ్రెస్ జోష్ మీద ఉంది. అదే సమయంలో ఆ ఎన్నికలలో ఎదురైన ఫలితంతో కేసీఆర్ హామీని బీఆర్ఎస్ మాత్రమే కాదు, గత అసెంబ్లీ ఎన్నికల్లో విజయంపై ఎన్నో ఆశలు పెట్టుకుని ఇక అధికారమే తరువాయి అన్నంతగా బిల్డప్ ఇచ్చిన బీజేపీలో కూడా నిరాశ, నిస్పృహలే కనిపిస్తున్నాయి. లోక్ సభ ఎన్నికలలో కూడా నామమాత్రపు స్థానాల్లో విజయం సాధిస్తే.. ఆ రెండు పార్టీలకూ తెలంగాణలో కూడా సమీప భవిష్యత్ లో అవకాశాలు ఉండవు. అందుకే ఎలాగైనా సరే సర్వశక్తులూ కూడగట్టుకుని గట్టి పోటీ ఇవ్వడానికి రెడీ అయిపోతున్నాయి. అదే సమయంలో కాంగ్రెస్ సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్రం నుంచి అత్యధిక లోక్ సభ స్థానాల్లో గెలిచే అవకాశం లేకుండా చేయడానికి లోపాయికారీ ఒప్పందాలకే కాదు, అవసరమైతే పోటీకి దిగడానికి కూడా వెనుకాడటం లేదని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. గత కొన్ని రోజులుగా బీఆర్ఎస్, బీజేపీ పొత్తుపై రాజకీయ సర్కిల్స్ లో పెద్ద ఎత్తున చర్చలు జరుగుతున్నా, బీఆర్ఎస్ కానీ, బీజేపీ కానీ దానిని ఖండించడానికి కూడా ప్రయత్నించకపోవడమే ఇందుకు తార్కాణంగా చెబుతున్నారు. అయితే బీజేపీ జాతీయ ప్రధానకార్యదర్శి, ఆ పార్టీ రాష్ట్ర శాఖ మాజీ అధ్యక్షుడూ మాత్రం స్పందించారు. ఆయన స్పందన కూడా బీఆర్ఎస్ తో పొత్త ఉంటుందన్న సంకేతాలు ఇచ్చే విధంగా ఉన్నాయని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఆయన స్పందనను బట్టి చూస్తే బీజేపీలో ఇంకా నాయకత్వ సమస్య పరిష్కారం కాలేదని అవగతమౌతోందనీ అంటున్నారు. కేసీఆర్ కేటీఆర్ లను వదిలి వచ్చే వారికి బీజేపీ తలుపులు బార్లా తీస్తానంటూ ఆయన చేసిన ప్రకటన బీఆర్ఎస్ తో పొత్తుకు అనుకూలమే కానీ, ఆ పార్టీ నాయకత్వాన్ని బీఆర్ఎస్ వ్యతిరేకించి బయటకు రావాలని చెబుతున్నారు. ఇక మాజీ హరీష్ రావుకు బీజేపీ తలుపులు బార్లా తెరిచే ఉంటాయని బండి సంజయ్ చెప్పడం అంటే బీఆర్ఎస్ లో చీలకను ప్రోత్సహించేందుకు బీజేపీ వెనుకాడదని అవగతమౌతోంది. మాట వరసకు అన్నట్లుగా బీఆర్ఎస్ ను ఎన్డీయేలో చేర్చుకునే ప్రశక్తే లేదనీ, ఆ విషయాని స్వయంగా ప్రధాని మోడీ చెప్పారనీ బండి సంజయ్ అన్నారు. అయితే అసెంబ్లీ ఎన్నికల ముందు మోడీ ఎన్డీయేలో బీఆర్ఎస్ ను చేర్చుకునే ప్రశక్తే లేదని చెప్పారు. ఆ సందర్భానికి ఆయన ఆ మాట చెప్పి ఉండొచ్చు. కానీ సార్వత్రిక ఎన్నికలలో బీజేపీ టార్గెట్ వేరు. ఆ పార్టీ లక్ష్యం కాంగ్రెస్. తెలంగాణలో అధకారంలో ఉన్న కాంగ్రెస్ కు రాష్ట్రంలో లోక్ సభ స్థానాల్లో విజయాన్ని అత్యల్ప స్థాయికి పరిమితం చేయడానికే తొలి ప్రాధాన్యత. ఇక కేసీఆర్ కు కూడా తన పార్టీ ఉనికికి థ్రెట్ బీజేపీ నుంచీ కాదనీ, కాంగ్రెస్ నుంచే అని స్పష్టంగా తెలుసు. అందుకే ఆయన తెలంగాణలో కూడా కాంగ్రెస్ సాధించే లోక్ సభ స్థానాల సంఖ్యను కనీస స్థాయికి పరిమితం చేయాలన్న లక్ష్యంతోనే అడుగులు వేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనుభవంతో ఇరు పార్టీలు కూడా రాష్ట్రంలో త్రిముఖ పోరుకు పెద్దగా సుముఖంగా లేరు. ఉమ్మడిగా ముందుకు వెడితే కాంగ్రెస్ ను దెబ్బతీయవచ్చన్న ఉద్దేశంతో ఇరు పార్టీలు వచ్చే సార్వత్రిక ఎన్నికలలో కలిసి పోటీ చేసే దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నాయి, వ్యూహాలు రచిస్తున్నాయి అని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. నేరుగా పొత్త మాట ఎత్తక పోయినా.. ఫ్రెండ్లీ పోటీ అన్న వ్యూహంతో ముందుకు సాగే అవకాశాలను కూడా కొట్టి పారేయలేమని చెబుతున్నారు.

## హరీష్ రావుపై మంత్రి కోమటిరెడ్డి షాకింగ్ కామెంట్స్



హైదరాబాద్,బీఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావుపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. శనివారం అసెంబ్లీలో కోమటిరెడ్డి మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్ట్ ఇంజినీర్ కేసీఆరే, డిజైనర్ కేసీఆరే, కాంట్రాక్టర్ కేసీఆరే అని షాకింగ్ కామెంట్స్ చేశారు. కేసీఆరే అసెంబ్లీకి వచ్చి సమాధానం చెప్పాలని.. హరీష్ రావు మాటలకు విలువ లేదని కొట్టిపారేశారు. హరీష్ రావును కేసీఆర్ కలెక్షన్లకు వాడుకుంటారని.. కాంట్రాక్టర్ల దగ్గర వసూళ్లు చేయడానికే హరీష్ రావు పనికొస్తాడని కోమటిరెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాళేశ్వరం మీద ఆయనకు అవగాహన లేదని.. ఇలాంటి కలెక్షన్ కింగ్ చెబితే తాము వినాలా ? అని బీఆర్ఎస్ శ్రేణులను ప్రశ్నించారు.తమ నియోజకవర్గంలో బ్రాహ్మణ వెల్లంల-ఉదయసముద్రం ప్రాజెక్ట్ ఉందని చెప్పారు. ఇప్పటికే 80 శాతం పనులు పూర్తయ్యాయని గుర్తుచేశారు. మరో రూ.200కోట్లు ఖర్చు చేస్తే లక్ష ఎకరాలకు సాగునీరు వస్తాయని వెల్లడించారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక వందసార్లు తాను నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లానని గుర్తుచేశారు. తనతో పాటు తమ మరో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కూడా అసెంబ్లీలో దీనిపై ప్రస్తావించారని.. అయినా పట్టించుకోలేదని అసహనం వ్యక్తం చేశారు. ఇలాంటి వారు ప్రాజెక్టుల గురించి, రైతుల గురించి మట్లాడటం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు.

### పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌పై హరీష్ రావు అభ్యంతరం..

అసెంబ్లీలో ప్రవేశపెట్టిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రీవు అభ్యంతరం వ్యక్తం చేశారు. తెలంగాణలోని నీటిపారుదల రంగంపై అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేసింది. శనివారం ఉదయం ఆ శాఖ మంత్రి మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి శ్వేతపత్రం విడుదల చేశారు. ప్రాజెక్టు కుంగడానికి గల కారణాలను ఆయన వివరించారు. కొత్తగా అన్నారం బ్యారేజీ నుంచి లీకులు మొదలయ్యాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు కలుగజేసుకొని పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌పై అభ్యంతరం వ్యక్తం చేశారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చేందుకు ప్రభుత్వం ఓ టెక్నీషియన్‌ను సభలోకి తీసుకొచ్చిందన్నారు.దీనిపై హరీష్ రావు స్పందిస్తూ.. సభలో సభ్యులు కాని వారిని లోనికి ఎలా అనుమతి ఇస్తారని ప్రశ్నించారు. కేవలం రాష్ట్ర మంత్రులే దీనిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనికి మంత్రి శ్రీధర్ బాబు సమాధానమిస్తూ.. గత ప్రభుత్వం కూడా టెక్నీషియన్‌ను సభలోకి తీసుకొచ్చిందని గుర్తుచేశారు.

## తలాతోక లేని కులగణన తీర్మానాన్ని తీవ్రంగా నిరసిస్తున్నాం

హైదరాబాద్, తెలంగాణ అసెంబ్లీలో చేసిన కులగణన తీర్మానంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు. కులగణన తీర్మానం కేవలం కంటితుడుపు చర్య అని ఆమె కొట్టిపారేశారు. బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని. కులగణనకు చట్టబద్ధత కల్పించాలని, తక్షణమే ఆ చట్టాన్ని అసెంబ్లీలో ఆమోదించాలని ఆమె డిమాండ్ చేశారు. బీసీ సబ్ ప్లాన్‌కు కూడా చట్టబద్ధత కల్పించాలన్నారు.

శనివారం ఉదయం బంజారాహిల్స్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కవిత మాట్లాడారు. కులగణన ఎప్పటిలోగా పూర్తి చేస్తారో, ఎలా చేస్తారో ప్రభుత్వం చెప్పలేదని అన్నారు. స్పష్టత లేని కులగణన తీర్మానం బీసీలను మభ్యపెట్టే చర్య అని. తలాతోక లేని తీర్మానాన్ని తీవ్రంగా నిరసిస్తున్నామని చెప్పారు. బీసీలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. బీహార్, కర్ణాటక రాష్ట్రాల్లో కులగణన చేపట్టే ముందు చట్టం చేసింది.కాంగ్రెస్ పార్టీది బీసీ వ్యతిరేక చరిత్ర అని. మండల కమీషన్ సమయంలో పార్లమెంటులో రాజీవ్ గాంధీ బీసీలకు వ్యతిరేకంగా మాట్లాడారని గుర్తుచేశారు.



2011లో యూపీఏ హయాంలో చేసిన కులగణన నివేదికను ఎందుకు బయటపెట్టలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు బీసీలు ఇప్పుడే ఎందుకు గుర్తొచ్చారో రాహుల్ గాంధీ చెప్పాలనుకుంటున్నారు. రాహుల్ గాంధీలేని బాధ్యత మాటలు మానుకోవాలని హితవుపలికారు.

## సామాజిక సాధికారతకే బీసీ కులగణన..!



హైదరాబాద్, తెలంగాణ శాసనసభ శుక్రవారం ఓ చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. జనాభా దామాషా ప్రకారం తమ వాటా తమకు కల్పించాలంటూ బీసీ వర్గాలు దశాబ్దాలుగా చేస్తున్న డిమాండ్ల మేరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గత అసెంబ్లీ ఎన్నికల వేళ.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చెప్పినట్లు 'ఎంత జనాభాకు.. అంత వాటా' విధానానికి కట్టుబడిన తెలంగాణలోని రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో సమగ్ర కులగణన చేపట్టాలని ప్రభుత్వం తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. బీసీ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రవేశపెట్టిన ఈ తీర్మానానికి శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. రాష్ట్రంలోని ప్రజలందరి వాస్తవ స్థితిగతులు, వారి వివరాలను శాస్త్రీయంగా సేకరించేందుకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాల ప్రణాళికలను రూపొందించడానికి వీలుగా ఈ కులగణనను చేపట్టనున్నారు. ఇంతకూ బీసీ కులగణన ఎందుకంటే..భారత రాజ్యాంగంలోని 15(4), 16(4) (5) ప్రకారం బీసీలకు విద్య- ఉద్యోగాల్లో కల్పించిన రిజర్వేషన్లను సక్రమంగా అమలు చేయటానికి ఇది అత్యంత అవసరం. ఇప్పటి వరకు తెలంగాణలో ఏ కులాలకు విద్య, ఉద్యోగ రంగాల్లో ఏ మేరకు ప్రాతినిథ్యం ఉంది? ఏయే కులాలు వివక్షకు గురవుతున్నాయి? ఆయా కులాల్లోని అసమానతలు ఏ స్థాయిలో ఉన్నాయి? వంటి అంశాలు కులగణనతో స్పష్టంగా తెలుస్తాయి. ఇవన్నీ తెలియాలంటే.. ముందుగా కులాల వారీగా జనాభా, వారి వివరాలు తెలియాలి.

### చట్టానికి తూట్లు.. కంచర్లకు కోట్లు..!

మన రాజ్యాంగం పంచాయతీ రాజ్, మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు ఇచ్చిన రిజర్వేషన్లు అమలు కావాలంటే.. వార్డు మొదలు మండలం, మున్సిపాలిటీ వరకు అక్కడ జనాభా ఎంత? అందులో బీసీ జనాభా ఎంతో తెలియాలి. ఒకవేళ అక్కడ బీసీ జనాభా ఎక్కువ ఉంటే.. ఆ సీట్లను బీసీలకు కేటాయిస్తారు. కానీ.. చట్టబద్ధమైన కులగణన వివరాలు లేకపోవటంతో ప్రస్తుతం లాటరీ పద్ధతిలో బీసీలకు స్థానాలు కేటాయిస్తున్నారు. ఏ గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలను బీసీలకు కేటాయించాలి? ఏ మేరకు ఇవ్వాలనేదానిపై పలు కోర్టు కేసులూ నడుస్తున్నాయి. సమగ్ర బీసీ కులగణన జరిగితే.. ఈ తలనొప్పులన్నీ శాశ్వతంగా తప్పిపోతాయి. 1992లో వచ్చిన మండల్ కమిషన్ కేసులో సందర్భంగా సుప్రీంకోర్టు 11 మంది జడ్జిల రాజ్యాంగ ధర్మాసనం.. బీసీ కులాల ఆర్థిక, సామాజిక ప్రగతిని పరిశీలించి, వారిలో అభివృద్ధి చెందిన కులాలను బీసీ జాబితా నుంచి తొలగించాలని తీర్పు చెప్పింది. అది అమలు కావాలంటే.. కులాల వారీ జనాభా, ఆయా కులాల్లోని ఉద్యోగుల వాటా, విద్యావంతుల శాతం వంటి లెక్కలు తేలాలి. కనుక కులగణన అవసరమే. రిజర్వేషన్ల కేసులు సుప్రీంకోర్టు, హైకోర్టు ముందుకు వచ్చిన ప్రతిసారీ స్పష్టమైన కులగణన చేయాలంటూ ఆయా కోర్టులు కేంద్రానికి ఆదేశాలు ఇస్తూనే వచ్చాయి. ఇక.. 1992 మండల్ కేసు, 2006లో కేంద్ర విద్యాసంస్థల్లో రిజర్వేషన్లపై పెట్టిన కేసు, 2010లో పంచాయతీరాజ్ రిజర్వేషన్ల కేసు ఇలా పలు కేసుల విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు బీసీ కులాల లెక్కలు తేల్చాలని పేర్కొంది.దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు ఉన్నా.. కేవలం ఎస్సీ, ఎస్టీలకు కులగణన జరుగుతోంది. దీనివల్ల వారు తమ జనాభాకు అనుగుణంగా అన్ని రంగాల్లో రిజర్వేషన్లు పొందుతున్నారు. అటు.. కేంద్రంలో, రాష్ట్రాల్లో ఎస్సీ/ఎస్టీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి వారికోసం బడ్జెట్ కేటాయింపులు జరుగుతున్నాయి. కానీ.. బీసీల విషయంలో ఇది జరగటం లేదు. బీసీ జనాభా లెక్కలు బయటికొస్తే.. బీసీలకు ఆ వెసులుబాటు లభిస్తుంది.1971 నాటి అనంతరామన్ కమిషన్, 1989 నాటి మండల్ కమిషన్ నివేదికల ఆధారంగా ఇన్నాళ్లుగా మనం బీసీలకు విద్య, ఉపాధి అవకాశాలను కల్పిస్తూ వస్తుండగా, గత 30 ఏళ్లలో బీసీల్లో వచ్చిన సామాజిక, ఆర్థిక, రాజకీయ ప్రగతి మీద సాధికారమైన లెక్కలేవీ లేవు. కనుక తాజా బీసీ గణన ఈ లోటును తీరుస్తుంది. దీనివల్ల అభివృద్ధి చెందిన బీసీ కులాలను జాబితా నుంచి తొలగించి, వెనకబడిన బీసీ కులాలకు న్యాయం చేయవచ్చు.తెలుగు రాష్ట్రాల్లో బీసీలను నాలుగు గ్రూపులుగా వర్గీకరించారు గానీ.. కేంద్రంలో, అనేక రాష్ట్రాల్లో బీసీలంతా ఒకే రిజర్వేషన్ గొడుగు కింద ఉన్నారు. అనేక విజ్ఞప్తుల తర్వాత కేంద్రం జస్టిస్ రోహిణి కమిషన్‌ను నియమించి బీసీల విభజనకు ముందడుగు వేసింది. కానీ.. కులగణన వివరాలు లేకపోవడంతో రోహిణి కమిషన్ ఏదీ తేల్చలేకపోయింది. కనుక కులగణన అవసరం ఉన్నదని చెప్పక తప్పదు.జాతీయ బీసీ కార్పొరేషన్, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ వంటి సంస్థలు ఉన్నప్పటికీ.. ఆయా కులాల జనాభా లెక్కలు లేకపోవటంతో బీసీలకు బడ్జెట్ కేటాయింపుల్లో తగిన న్యాయం జరగటం లేదు. దీంతో ప్రభుత్వాల దయ మీద బీసీల బతుకులు ఆదారపడుతూ వస్తున్నాయి. స్పష్టమైన గణాంకాలు ఉంటే.. ప్రభుత్వాలకూ ఈ విషయంలో ఇబ్బందులు తప్పుతాయి. అలాగే.. ఆయా కులాల జనాభా లెక్కను బట్టి సంక్షేమ పథకాలకు కేటాయించే నిధుల విషయంలోనూ స్పష్టత వస్తుంది.

## మద్యం కేసులో ఈడీ ఫిర్యాదు..

న్యూఢిల్లీ,మద్యం కుంభకోణం కేసుకు సంబంధించిన వ్యవహారంలో ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్‌జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ నేడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టు విచారణకు వర్చువల్‌గా హాజరయ్యారు. ఈ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాఖలు చేసిన ఫిర్యాదుపై కోర్టు ఇటీవల సమన్లు ??జారీ చేసింది. అసెంబ్లీలో విశ్వాస పరీక్ష ఉన్నందున నేటి విచారణకు వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని కోర్టును కేజ్రీవాల్ కోరారు. తదుపరి విచారణకు వ్యక్తిగతంగా హాజరవుతానని తెలిపారు. ఇందుకు అంగీకరించిన కోర్టు తదుపరి విచారణను మార్చి 16వ తేదీకి వాయిదా వేసింది.

ఈ కేసులో ఈడీ ఇచ్చిన నోటీసులకు సీఎం స్పందించకపోవడంతో దర్యాప్తు సంస్థ కోర్టును ఆశ్రయించింది. కేజ్రీవాల్ విచారణకు సహకరించడం లేదంటూ రౌస్ అవెన్యూ సీబీఐ ప్రత్యేక కోర్టులో ఈడీ ఫిర్యాదు చేసింది. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం సీఎంకు సమన్లు ఇచ్చింది. ఈ క్రమంలోనే ఆయన నేడు కోర్టు ఎదుట వర్చువల్‌గా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు.ఇటీవల కేజ్రీవాల్‌కు ఈడీ మరోసారి సమన్లు జారీ చేసిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 19న విచారణకు రావాలని నోటీసులిచ్చింది. అంతకుముందు ఐదుసార్లు విచారణకు పిలవగా.. అరవింద్ కేజ్రీవాల్ గైర్హాజరయ్యారు. కాగా.. మద్యం కుంభకోణం కేసులో ఇప్పటికే సీబీఐ గతేడాది ఏప్రిల్‌లో కేజ్రీవాల్‌ను 9 గంటలు ప్రశ్నించారు. ఇప్పుడు ఈడీ నమోదు చేసిన కేసులోనూ సమన్లు అందాయి. ఇదే కేసుకు సంబంధించి ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీశ్



సిసోదియా, ఆప్ ఎంపీ సంజయ్‌సింగ్ ప్రస్తుతం జైల్లో ఉన్నారు.ఇదిలా ఉండగా.. కేజ్రీవాల్ ప్రవేశపెట్టిన విశ్వాస తీర్మానంపై నేడు అసెంబ్లీలో చర్చ జరగనుంది. అనంతరం దీనిపై ఓటింగ్ కూడా చేపట్టనున్నారు. తప్పుడు కేసులు బనాయించి ఇతర రాష్ట్రాల్లోని పార్టీలను విచ్ఛిన్నం చేయడం, ప్రభుత్వాలను పడగొట్టడం మనం చూస్తున్నామని ఆరోపించారు. మద్యం పాలసీ కేసు సాకుతో ఆప్ నేతల్ని అరెస్టు చేయాలని వారు భావిస్తున్నారని అన్నారు. ఆప్ ఎమ్మెల్యేలు ఎవరూ వీడిపోలేదని ప్రజలకు చూపించేందుకు అరవింద్ కేజ్రీవాల్ విశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెడుతునట్లు తెలిపారు.

## సంపాదకీయం

ఆదివారం 18-02-2024

# కనీస మద్దతు కోసం కదిలిన కర్షకులు

దేశ రైతాంగం మరోసారి రోడ్డెక్కింది. అన్నదాత ఆగ్రహం ఢిల్లీని చుట్టుముట్టి ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ట్రాక్టర్లపై తరలివచ్చిన రైతన్నలపై పోలీసులు లాఠీలతో విరుచుకుపడుతూ, బాష్పవాయుగోళాలు విసురుతుండటం మనం చూస్తూనే ఉన్నాం. రైతులు ఎప్పటిలాగే సర్వసన్నద్ధంగా వచ్చారు. తిండీతిప్పలే కాదు, బాష్పవాయు గోళాలను ఎదుర్కొనేందుకు అవసరమైన సరంజామా తెచ్చుకున్నారు. అటు సర్కారు మాత్రం రైతులను ఎలాగైనా లొంగదీసుకొని వెనక్కి పంపాలని శతధా ప్రయత్నిస్తున్నది. ఓ వైపు చర్చలంటూనే.. మరోవైపు మోదీ నిర్బంధాన్ని తీవ్రతరం చేస్తుండటం ప్రభుత్వ ఆలోచనాధోరణిని స్పష్టం చేస్తోంది.రైతులు తమ వ్యవసాయ దిగుబడులకు గిట్టుబాటు ధర కోరుకోవడం ఎంతైనా సమంజసమే. కానీ, పంట దిగుబడుల మార్కెట్లో కొనుగోలుదారులదే పైచేయి. వారిలో కారు చౌకగా వ్యవసాయ ఉత్పత్తులను ఎగరేసుకుపోవాలని చూస్తే ఎగ్జెన్‌లూ ఉంటారు.రైతులు గతంలో ఏడాదికిపైగా జరిపిన చరిత్రాత్మక పోరాటం ఈ సందర్భంగా మనకు గుర్తుకు రాకమానదు. మూడు వ్యవసాయ నల్లచట్టాలకు వ్యతిరేకంగా అప్పట్లో కర్షకలోకం జరిపిన ఆ అవిశ్రాంత పోరాటాన్ని అణచివేసేందుకు ప్రధాని నరేంద్ర మోదీ నమూనాని కేంద్ర సర్కార్ సామ, దాన, దండ, భేదోపాయాలను ఉపయోగించింది. అయినా ఆందోళన అదుపులోకి రాక దిగివచ్చింది. ప్రధాని మోదీ స్వయంగా కెమెరా ముందుకొచ్చి వివాదస్పద చట్టాలను ఉపసంహరించుకుంటున్నట్టు గుర్తించారు.ఇతర క్షమాపణలు కూడా చెప్పారు. రైతుల డిమాండ్లు అన్నిటినీ పరిశీలించి, పరిష్కర హామీ కూడా ఇచ్చారు. ఆ డిమాండ్లలో కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలంటే ముఖ్యమైనది. రైతాంగాన్ని ప్రపంచానికి కట్టుబానిసలను చేసే నల్లచట్టాలు ఉపసంహరించుకోవడం గొప్ప విజయమే. కానీ, కనీస మద్దతు ధర అంతకన్నా ముఖ్యమైన జీవన్మరణ సమస్య రైతులకు.కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించేందుకు కేంద్రం సంసిద్ధంగా లేదనేది తెలుస్తుంది. ఇప్పుడు రైతులు ఢిల్లీపై సమరభేరి మోగించడానికి రుణమాఫీ, రైతులు, రైతుకూలీలకు పింఛన్లు, ఢిల్లీ ఆందోళన మృతుల కుటుంబాలకు పరిహారం, ఉద్యోగం, 2020 విద్యుత్తు బిల్లు ఉపసంహరణ, వ్యవసాయానికి ఉపాధిహామీ పనుల రెట్టింపు చేయడం, మిరప, పసుపుపై ??కమీషన్ల ఏర్పాటు వంటి పలు ఇతర డిమాండ్లతో పాటు కనీస ధర కూడా ఓ ముఖ్య కారణం.ఎందుకంటే, రైతులు తమ వ్యవసాయ దిగుబడులకు గిట్టుబాటు ధర కోరుకోవడం ఎంతైనా సమంజసమే. కానీ, పంట దిగుబడుల మార్కెట్లో కొనుగోలుదారులదే పైచేయి. వారిలో కారు చౌకగా వ్యవసాయ ఉత్పత్తులను ఎగరేసుకుపోవాలని చూస్తే ఎగ్జెన్‌లూ ఉంటారు. ఈ మార్కెట్లోకి సరుకు తెచ్చే రైతుకు కొనుగోలుదారు ఇచ్చిన ధరను పుచ్చుకొని ఇంటికి పోవడం మినహా గత్యంతరం ఉండదు. ఎన్నో ఆటుపోట్లను తట్టుకొని పంటను పండించే రైతుకు చివరి ఘట్టంలో అరిగోస పెట్టే అతిపెద్ద సమస్య ఇదే. ఈ అంశంపై ఆర్థికవేత్తల మధ్య ఏకాభిప్రాయం లేకపోవడం. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తే కేంద్రం హీనపక్షం రూ.10 లక్షల కోట్లు కేటాయించాల్సి ఉంటుందనేది వ్యతిరేకులు ముందుకు తెస్తున్న వాదన. ఇది మొన్నటి తాత్కాలిక బడ్జెట్‌లో మౌలికరంగానికి కేంద్రం కేటాయించిన రూ.11 లక్షల కోట్లకు దగ్గరగా ఉంది. పైగా మద్దతు ధర ఎటూ వస్తుంది కనుక పనికిమాలిన పంటలు రైతులు పండిస్తారనేది వీరు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. ధర మార్కెట్ అవసరాలను బట్టి ఉండాలని, పంటలు కూడా డిమాండ్‌ను బట్టే వేయాలని వారంటున్నారు. రైతులకు ధర కన్నా ఆదాయం సమకూర్చడం మంచిదని మరికొందరు ఆర్థికవేత్తల మాట. ఈ ఏ ఆదాయం రూపంలో ఉండాలి? అంటే కేంద్రం అనుసరిస్తున్న కిసాన్ సమ్మాన్ తరహాలో రైతుకింత అని లేదా తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుబంధు తరహాలో ఎకరానికి, కారుకు ఇంత పెట్టుబడి సాయం అందించాలనేది ఈ వర్గం ఆర్థికవేత్తల అభిప్రాయం. దీనిద్వారా రైతుకు పెట్టుబడి భరోసా లభిస్తుంది. ఏ పంట వేయాలి తన విజ్ఞత మీద, అంటే మార్కెట్ డిమాండ్ పై ఆధారపడి ఉంటుంది.అయితే మద్దతు ధర లేకపోతే రైతుకు మార్కెట్ ఆటుపోట్ల నుంచి రక్షణ ఉండదని తెలుస్తుంది. రైతు ఎన్నో సమస్యలను ఎదుర్కొని పంట పండిస్తాడు. పండిన పంటను కాపాడుకోవడమూ పెద్ద సమస్యే. పంట చేతికందే సమయంలో ప్రకృతి ప్రకోపిస్తే అంతే సంగతులు. ఇలా అష్ట దిగ్బంధంలో వ్యవసాయం సాగించే రైతుకు పెట్టుబడి సాయంతో పాటుగా మద్దతు ధర అండదండలు కావాల్సిందే. ఢిల్లీని చుట్టుముట్టిన రైతులు ఇదే అంటున్నారు.వ్యవసాయం ద్వితీయ ఆదాయవనరుగా ఉన్నవారి మాటేమో గానీ వ్యవసాయమే జీవనోపాధిగా ఉన్న రైతులకు తప్పనిసరిగా తప్పనిసరిగా మద్దతు ధర ఉండాల్సిందే. తక్కువ ధరకు పంటను కొనుగోలు చేయాలనుకునే కొనుగోలుదార్లకు, ప్రత్యేక ఉత్పత్తులకు ఇది కంటగింపుగా ఉంటుంది. బడా వ్యాపారులకు కొమ్ముకాసే కేంద్ర ప్రభుత్వం సహజంగానే మద్దతు ధర డిమాండ్‌ను ఒప్పుకోకపోవడంలో వింటేమీ లేదు. అందుకే రైతుల ఆందోళనను అన్నిరకాలుగా అణచివేయాలని చూస్తున్నారు. ఓవైపు చర్చల ప్రక్రియను కొనసాగిస్తున్నట్టు కనిపిస్తూనే మరోవైపు మూకుమ్మడిగా రైతులను అరెస్టు చేసి స్టేడియాలు సహా ఇతర ప్రాంతాలను నిర్బంధించాలని చూస్తున్నారు. కానీ, ఢిల్లీలోని ఆప్ సర్కారు అందుకు అనుకూలంగా అది కుదరలేదనేది వేరే సంగతి. శ్రమదమాదులకోర్చి పండించిన పంటకు కనీస మద్దతు ధరను రైతులు కోరుకోవడం ఏ రకంగా చూసినా సబబే. మార్కెట్ మాయాజాలాన్ని ఎదుర్కోవడంలో ఇదొక్కటే సరైన రక్షణ కల్పిస్తుందని వారి గట్టి నమ్మకం. ఎన్నో రాయితీలు పొందే పారిశ్రామికవేత్తల ఉత్పత్తులకు గరిష్ఠ ధరలుంటాయి. ఎన్నో సమస్యలతో పోరాడుతూ మన ఆకలి తీరుస్తున్న రైతులకు కనీస మద్దతు ధర కల్పించడం ఎంతైనా అవసరం. అందుకు చిత్తశుద్ధితో, నిండుమనసుతో కేంద్రం వారితో చర్చలు జరిపి న్యాయమైన డిమాండ్లు పరిష్కరిస్తే రైతుకు, దేశానికి మేలు జరుగుతుంది.


# రాజకీయంగా బలపడుతున్న కాంగ్రెస్

హైదరాబాద్,రాజకీయాల్లో బంధాలు శాశ్వతంగా నిలబడడం లేదు.. అటువారు ఇటు ఇటువారు అటు మారుతున్నారు. అధికారం ఉన్న పార్టీల్లోకి వలసలు పెరిగాయి. ఎవరిపై రాజకీయ ప్రేమలు శాశ్వతంగా ఉండవని మాత్రం గుర్తించాలి. కాంగ్రెస్‌కు అధికారం రావడంతో పలువురు అధికార పార్టీలో చేరుతున్నారు. ఇప్పటికే ఎంపి వెంకటేశ్ చేరారు. బాబా ఫసయుద్దీన్ చేరారు. ప్రజలు,రాజకీయ నాయకుల మధ్యరాజకీయ బంధాలు శాశ్వతంగా ఉండడం లేదు. ప్రజలకు మాత్రం ఫలితాలు కానరావడం లేదు. తనను కాపాడి.. రాజకీయంగా ఉన్నత స్థానానికి తీసుకుని వచ్చిన వారికి అంతోఇంతో సేవ చేయడం మామూలు అయ్యింది. ఓట్లు కొల్లగొట్టేందుకు ఎలాంటి పార్టీలు మారినా పట్టించుకోవడం లేదు. రానున్న ఎన్నికలను చూస్తుంటే ప్రజలపట్ల అన్ని పార్టీలు ప్రేమలు ఒలకబోస్తున్నాయి. ఎన్నికల ముందున్న ప్రేమలు ఎన్నికలయ్యాక నిలబడడం లేదు. కులాల వారీగా ప్రేమలను ప్రకటిస్తున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ మెల్లగా పైచేయి సాధిస్తోంది. రాజ్యసభలో మూడో అభ్యర్థిని నిలబెట్టకపోవడం కూడా రాజకీయ కోణంలోనే చూడాలి. అలాగే తెలంగాణ రాజకీయాల్లో భారతీయ జనతా పార్టీ మెల్లగా సైడ్ ట్రాక్ పడుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య హోరాహోరీ పోరు సాగుతోంది. లోక్ సభ ఎన్నికలు దగ్గర పడటంతో బీఆర్ఎస్ రేసులోకి వచ్చేందుకు అన్ని అస్త్రాలను ప్రయోగిస్తోంది. ఆ పార్టీకి గట్టి కౌంటర్ ఇచ్చేందుకు అధికార పార్టీ అదే దూకుడు ప్రయోగిస్తోంది. ఈ క్రమంలో బీజేపీ వెనుకబడిపోతున్న సూచనలు కనిపిస్తున్నాయి. కృష్ణా ప్రాజెక్టులు, కాళేశ్వరం విషయంలో బీజేపీ తన వాదనను సమర్థంగా వినిపించలేకపోయింది. దీంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యే సమరం సాగుతోందన్న అభిప్రాయం వినిపించడం ప్రారంభమయింది. అసెంబ్లీలో కృష్ణా ప్రాజెక్టుల అప్పగింతపై యుద్ధం జరిగింది. బీఆర్ఎస్, కాంగ్రెస్ హోరాహోరీ తలపడ్డాయి. ఎవరి వాదన వారు వినిపించారు. ఇందులో రాజకీయం ఉందా.. రాష్ట్ర ప్రయోజనాలు ఉన్నాయా అన్న సంగతి తర్వాత కానీ.. అసలు విషయం రెండు పార్టీలు కలిసి బీజేపీ గురించి ప్రజలు ఆలోచించకుండా చేశాయి. కృష్ణా ప్రాజెక్టులు అప్పగించడం లేదా ఉంచుకోవడం రెండింటిలో దేన్నీ తమ విధానంగా చెప్పలేని పరిస్థితిలో బీజేపీ పడిపోయింది. ఈ వ్యవహారంలో బీజేపీ ఆటలో అరటిపండుగా మారింది. ఇది బీజేపీకి పార్లమెంట్ ఎన్నికలకు ముందు తీర్చలేని సమస్యే. ఆ పార్టీ తరపున అసెంబ్లీలో మహేశ్వర్ రెడ్డి మాట్లాడారు. కానీ ఏపీ నీళ్లు తీసుకెళ్తుంటే.. బీఆర్ఎస్ సైలెంట్ గా ఉందన్న పాతన వాదనే వినిపించారు. కొత్త విషయలేం చెప్పలేదు. కృష్ణా ప్రాజెక్టుల అంశాన్ని గట్టిగా తమ పార్టీ తరపున సమర్థించుకోవడమో లేదా రెండు పార్టీలు కలిసి నాటకాలు ఆడుతున్నాయన్న సంగతిని కానీ గట్టిగా చెప్పలేకపోయారు. ప్రాజెక్టులను కేంద్రం తీసుకుంటున్నా బీజేపీ సైలెంట్ గా ఉందన్న సందేశాన్ని ప్రజల్లోకి పంపిన బీఆర్ఎస్, కాంగ్రెస్ కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు కు ప్రాజెక్టులను అప్పగించిన వ్యవహారంపై అసెంబ్లీలో వాడివేడి చర్చ జరిగింది. ఈ చర్చ సారాంశం ఏమిటంటే కేంద్ర ప్రభుత్వమే ప్రాజెక్టులను బలవంతంగా తీసుకుంటూ తెలంగాణకు అన్యాయం చేస్తుందన్న సందేశం ఇవ్వడం. బీఆర్ఎస్ నేతలు అదే తరహా ప్రసంగాలు చేశారు. కాంగ్రెస్ నేతలూ అదే చెప్పారు. అయితే ఇక్కడ రాజకీయం ఏమిటంటే వీరి ప్రసంగాల్లో ఎక్కడా కేంద్రాన్ని తప్పు పట్టలేదు. కానీ.. అసలు విలన్ కేంద్రమేనన్న



సంకేతాలను గట్టిగా పంపారు. కృష్ణా ప్రాజెక్టుల్ని కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రానికి అప్పగిస్తోందనేది బీఆర్ఎస్ ప్రధాన ఆరోపణ. తాము అప్పగించే ప్రశ్నే లేదని.. గతంలోనే అప్పగిస్తూ సంతకాలు చేశారని కాంగ్రెస్ వాదిస్తోంది. దీనిపై అసెంబ్లీలో వాడివేడి చర్చ. ఇందులోనే తాము ప్రాజెక్టులు అప్పగించబోమని తీర్మానం చేసింది కాంగ్రెస్.. బీఆర్ఎస్ సమర్థించింది. మరి బీజేపీ ఎక్కడ ?. రెండు విధాలుగా ఇరుక్కుపోయింది బీజేపీ అందుకే సైలెంట్ అయిపోయింది. రెండు పార్టీలు కలిసి పరస్పర యుద్ధం చేసుకుంటున్నట్లుగా షో చేసి.. బీజేపీని విలన్ గా ప్రజల ముందు పెట్టాయన్న అనుమానాలు బీజేపీ నేతలు పెరుగుతున్నాయి. అసెంబ్లీ యుద్ధం చూస్తే తెలంగాణలో రాజకీయం అంతా బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య జరుగుతోందని అనిపిస్తే అందులో తప్పేమీ లేదు. ఎందుకంటే ఈ విషయంలో బీజేపీ తన వాదన కూడా వినిపించడానికి ఆసక్తి చూపించలేకపోయింది. ఇద్దరూ నాటకాలు ఆడుతున్నారని అంటున్నా.. బీజేపీ గురించి పట్టించుకోకుండా కేసీఆర్ నల్లగొండలో సభ పెడితే.. కాంగ్రెస్ మేడిగడ్డ టూర్ ఏర్పాటు చేసింది. ప్లాన్డ్ గా ఎమ్మెల్యేలందర్నీ తీసుకెళ్తామని చెప్పింది. అసెంబ్లీలో ప్రాతినిధ్యం ఉన్న పార్టీల్లో కాంగ్రెస్, సీపీఐ, మజ్లిస్ పార్టీలు మేడిగడ్డకు వెళ్లాయి. బీఆర్ఎస్, బీజేపీ మాత్రమే వెళ్లలేదు. దీంతో ఆ రెండు పార్టీల మధ్య బంధం ఉందని.. కాంగ్రెస్ ప్రచారం చేస్తోంది. దీన్నిగట్టిగా తిప్పికొట్టలేని పరిస్థితుల్లో బీజేపీ పడిపోయింది. గతంలోనూ ఇలాంటి ప్రచారమే జరిగింది. అది బీజేపీకి నష్టం చేసింది. తెలంగాణలో బీఆర్ఎస్ , కాంగ్రెస్ మధ్యే ఏదో పోరాటం నడుస్తోందని.. రెండు పార్టీల మధ్యే యుద్ధం జరుగుతోందని అనిపించడానికి.. కృష్ణా ప్రాజెక్టులు, మేడిగడ్డతో పాటు ఇతర అంశాలతో రాజకీయం చేస్తున్నారని బీజేపీ అనుమానిస్తోంది. అసలు లేని వివాదాన్ని తెరపైకి తెచ్చి సభలు.. సమావేశాలు పెట్టుకుంటున్నారని.. ఇదంతా లోక్ సభ ఎన్నికల రాజకీయం అని గట్టిగా నమ్ముతోంది. కానీ.. కౌంటర్ ఇవ్వడానికి మాత్రం ఆ పార్టీకి సరైన అవకాశం .. వాయిస్ దొరకడం లేదు. కృష్ణా ప్రాజెక్టుల్ని తాము కాపాడుతున్నామంటే.. తాము కాపాడుతున్నామని బీఆర్ఎస్, కాంగ్రెస్ అసెంబ్లీ వేదికగా వాదించుకుంటున్నాయి. లోక్ సభ ఎన్నికలపై బీజేపీ చాలా ఆశలు పెట్టుకుంది. మోదీ హవా, రామమందిరం ట్రాన్స్‌తో కనీసం పది సీట్లను గెల్చుకోవాలని టా÷–గ్గ÷ట్ పెట్టుకుంది. కానీ రాజకీయ పరిస్థితులు మాత్రం.. రెండు పార్టీల మధ్య పోరాటంలా మారుతోంది.

# చరిత్ర గతిని మార్చిన శాస్త్రవేత్తలు



ఫిబ్రవరి నెలకు, సైన్స్ ప్రేమికులకు ఒక అవినాభావ సంబంధం ఉంది. ఎందుకంటే థామస్ అల్వా ఎడిసన్, డార్విన్, గెలియో, కోపర్ని కస్ వంటి ప్రముఖ శాస్త్రవేత్తలు ఈ నెలలోనే జన్మించారు. ప్రముఖ ఖగోళ శాస్తవేత్త బ్రూనోని ఆనాటి మతోన్మాదులు దారుణంగా హత్య చేసింది ఈ నెలలోనే. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని కూడా ఫిబ్రవరి 28న జరుపుకుంటారు. జనవిజ్ఞాన వేదిక వంటి సైన్స్ ప్రచార సంస్థ సైన్స్ దినోత్సవం రోజునే ఏర్పడింది. అందుకే సైన్స్ ప్రచారకులు ఈ నెలంతా సైన్స్ ప్రాముఖ్యత గురించి వివరించడానికి వివిధ కార్యక్రమాలు నిర్వహించారు.వివిధ మతాలకు చెందిన మత ప్రవక్తలు తాము నమ్మిన విషయాలని ఆయా మత గ్రంథాలలో ప్రస్తావించారు. వీటికి ఎక్కువగా వారి వ్యక్తిగత అనుభవాలను జోడించారు. తమ అనుభవాలను ప్రజలకు బోధించారు. ఇందులో నైతిక విలువలు కూడా ఉన్నాయి. మత బోధకుల చెప్పే ప్రవచనాలు వ్యక్తిగత నమ్మకం పైనే ఉంటాయి. మధ్యయుగం వరకు సైన్స్ పరిశోధనలు ఎక్కువగా, ప్రతిపాదనలకు మాత్రమే పరిమితం అయ్యాయి. జాన్ గూటెన్ బర్గ్ ముద్రణ యంత్రం కనుగొనడంతో సామాన్యులకు కూడా పుస్తకాలు అందుబాటులోకి వచ్చాయి. 15వ శతాబ్దంలో చాలా ఖగోళ శాస్త్రవేత్తలు పరిశోధించి విశ్వరహస్యాలని ఛేదించారు. వీరిలో కోపర్ని కస్, గెలిలియో, బ్రూణో అగ్రగణ్యులు.సూర్యకేంద్ర సిద్ధాంతాల నమూనాలను, సిద్ధాంతాలను కోపర్ని కస్ కంటే ఎన్నో వందల ఏండ్లకు మునుపే ఆర్యభట్టు, ఒమర్ ఖయ్యంలు ప్రతిపాదించారు. కానీ, గ్రహాల కదలికల ఆధారంగా గ్రహాలు సూర్యుని చుట్టూ తిరుగుతున్నాయని మొట్టమొదట నిరూపించింది ఇతనే. భూమి తన అక్షంపైనే తిరుగుతుందని అందుకే రాత్రి పగలూ యేర్పడుతున్నాయని తెలిపాడు. భూభ్రమణ, పరిభ్రమణాల వల్లే శీతోష్ణ స్థితులు, ఋతువులు మారుతున్నాయని గ్రహించాడు. ఈ విషయాలన్నీ వాస్తవాలే అయినా వాటిని బయట పెట్టడానికి కోపర్నికస్‌కు ధైర్యం చాలలేదు. ఆనాటి మత గురువులకు అటు పాలకుల్లో, ఇటు ప్రజల్లో మంచి పలుకుబడి ఉండేది. మత గ్రంథాలలో ఉన్న భావనలకు విరుద్ధంగా ఏ శాస్త్రవేత్త అయినా అభిప్రాయాలు వ్యక్తం చేస్తే వారికి కఠిన శిక్షలు విధించేవారు.ఈ కారణం చేత కోపర్ని కస్ వంటి శాస్త్రవేత్తలు తమ పరిశోధనలని బహిర్గతం చేయడానికి భయపడ్డారు. అయితే కోపర్ని కస్ ప్రతిపాదనలని గెలియో మరింత ముందుకు తీసుకెళ్లారు. ఎన్నో విశ్వ రహస్యాలను గెలీలియో ఛేదించగలిగాడు. బృహస్పతి గ్రహానికి ఉన్న ఉపగ్రహాలను ఆయన చూడగలిగాడు. గెలీలియో అప్పుడే కనుగొన్న టెలిస్కోపు ద్వారా శనిగ్రహ ఉపగ్రహాలను ప్రజలకు చూపించి నికోలస్ కోపర్నికస్ సూర్య కేంద్రక సిద్ధాంతాన్ని ధ్రువీకరించారు. మన పాలపుంతలలో కోట్లాది నక్షత్రాలు ఉన్నాయని ఊహించి చెప్పగలిగాడు. ఈ టెలిస్కోప్‌ను ఉపయోగించి ఉపయోగించిన వాటిని బట్టి కోపర్నికస్ సూర్య కేంద్రక సిద్ధాంతాన్ని బలపరిచాడు. క్రీ.శ 1616లో గెలిలియో విశ్వానికి సూర్యుడే కేంద్రమని సూర్యుని చుట్టే భూమి తిరుగుతుందని నిర్ద్వంద్వంగా ప్రకటించాడు. ఫలితంగా ఆయన క్రైస్తవ మత పెద్దల ఆగ్రహానికి గురై జైలుశిక్ష అనుభవించారు.బ్రూనో ఒకడుగు ముందుకు వేసి సూర్య కేంద్రాన్ని బహిరంగంగా బలపరిచి సిద్ధాంత ప్రచారం చేశాడు. ఆనాటి మత పెద్దలు ఆయనపై మరింత ఆగ్రహం వ్యక్తం చేశారు. చివరికి బ్రూనోని సజీవ దహనం చేశారు. కోపర్ని కస్, గెలిలియో, బ్రూనో చేసిన పరిశోధనలు చరిత్ర గమనాన్ని మార్చాయి. ప్రజల ఆలోచనలలో కూడా క్రమంగా మార్పు వచ్చింది. ఫలితంగా సైన్స్ పరిశోధనలకు మరింత ఊతం లభించింది. మతవాదులు కూడా తమ ఉనికిని కాపాడుకోవడానికి తాము నమ్మిన సిద్ధాంతాలకు కొత్త భాష్యాల్ని వెతుక్కోవాల్సి వచ్చింది. వారు తమ మత ప్రచారంలో భాగంగా మానవ సేవ అనే భావనను ప్రవేశపెట్టారు. శాస్త్రవేత్తలకు మరింత ప్రోత్సాహం లభించింది. కానీ నేడు పాలకులకి మతమే ఎన్నికల్లో ప్రధాన ఆయుధం అయింది. మధ్యయుగాల్లో శాస్త్రవేత్తలపై దాడులు జరుగుతున్నాయి నట్లే, సైన్స్ వాదులపై నేడు అనేక రూపాల్లో దాడులు జరుగుతున్నాయి. రోజు మూఢనమ్మకాలు కూడా రోజుకూ పెరుగుతున్నాయి. నాటి శాస్త్ర వేత్తల స్ఫూర్తితో సైన్స్ వాదులు ముందడుగు వేయాల్సిన అవసరం ఉంది. సైన్స్ పరిశోధనలకు విస్తృత ప్రచారం కల్పించాల్సిన అవసరం ఉంది.

# పేద ప్రజలను అన్యాయం చేయాలని చూస్తే సహించం

అమరావతి,టీడీపీపై మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జగనన్న హౌసింగ్ కాలనీ కోసం గతంలో చూసిన భూములు టీడీపీ కోర్టు కేసులు వేయటం వల్ల ఆగిపోయాయని ఆరోపించారు. పేద ప్రజలకు పట్టాలు ఇవ్వకూడదనే దురుద్దేశ్యంతో టీడీపీ నేతలు కావాలనే మళ్లీ మళ్లీ కోర్టుకు వేయించారని దుయ్యబట్టారు. సీఎం జగన్ ఆదేశాల ప్రకారం ఒంగోలులో భూములు తీసుకున్నామని.. ఒంగోలులో పట్టాలు ఇవ్వకుంటే పోటీ కూడా చేయనని చెప్పానని బాలినేని తెలిపారు.సీఎం జగన్ రాష్ట్రంలో ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులకు నగదు విడుదల చేశారని బాలినేని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈరోజు మళ్లీ పట్టాల పంపిణీ ఆపాలని మరోసారి కోర్టులో పిల్ వేశారని అన్నారు. అర్హులైన పేదలకు అధికారులే పారదర్శకంగా ఎంపిక చేశారు.. భూముల ఎంపికలో కూడా అధికారులే కీలక పాత్ర పోషించారని తెలిపారు. మరోవైపు.. అర్హులైన టీడీపీ వాళ్లకు కూడా పట్టాలు ఇస్తామని బాలినేని చెప్పారు. పట్టాలు ఇవ్వకూడదనే ఉద్దేశ్యంతో ఇలాంటి పనులు చేస్తే ప్రజలు కూడా ఛీదరించుకుంటారని ఆరోపించారు. భూముల కొనుగోలులో తనకు ఎకరాకు 8 లక్షలు ఇచ్చారని ఆరోపిస్తున్నారని మండిపడ్డారు.తన మీద ఆరోపణలు రుజువు చేస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని బాలినేని శ్రీనివాస్ తెలిపారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా.. చెప్పిన మాట ప్రకారం పట్టాలు ఇస్తామన్నారు. మీకు అంత ఇబ్బందిగా ఉంటే చెప్పండి..

# ఆర్టీసీ బస్సుల్లో విపరీతంగా పెరిగిన రద్దీ

హైదరాబాద్,తెలంగాణలో ఆర్టీసీ బస్సుల్లో రద్దీ విపరీతంగా పెరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన మహాలక్ష్మి పథకంతో బస్సులు ప్రయాణికులతో కిక్కిరిసిపోతున్నాయి. తెలంగాణలో గతంలో రోజూ 11 లక్షల మంది బస్సుల్లో ప్రయాణించేవారు. ప్రస్తుతం ఈ సంఖ్య దాదాపు రెండింతలైంది. 18-20 లక్షల మంది రోజు తెలంగాణలోని ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. ఉదయం, సాయంత్రం సమయాల్లో రద్దీ చాలా ఎక్కువగా ఉంటోంది. ఆసమయంలో ఉద్యోగుల, విద్యార్థులు ఎక్కువగా ప్రయాణిస్తున్నారు. సోమ, బుధవారం మరింత రద్దీ ఉంటోందని గణాంకలు చెబుతున్నాయి. ఈ పరిస్థితుల్లో బస్సు నిండా సీట్లుంటే ఎక్కువ మంది ప్రయాణించడానికి అవకాశం ఉండటంలేదు.ఆర్టీసీ గ్రేటర్ హైదరాబాద్ జోన్ కొత్త ఆలోచనకు శ్రీకారం చుట్టింది. బస్సుల్లోని కొన్ని సీట్లు తొలగించాలని భావిస్తోంది. దీంతో మరింత మంది ప్రయాణం చేసే అవకాశం ఉంటుందని యోచిస్తోంది. బస్సు మధ్యలో ఉన్న ఆరు సీట్లు తొలగించి మెట్రో రైలు మాదిరి సీటింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని చూస్తున్నారు. అప్పుడు నిలబడి కూడా ఎక్కువ మంది ప్రయాణించడానికి వెసులుబాటుగా ఉంటుందని యోచిస్తున్నారు. ఇప్పటికే ప్రయోగాత్మకంగా కొన్ని రూట్స్‌లో బస్సుల సీటింగ్ మార్చింది. సిటీ బస్సుల్లో ప్రస్తుతం 44 సీట్లున్నాయి. 63 మంది ప్రయాణిస్తే 100 శాతం ఆక్యుపెన్సీ వచ్చేది. మహాలక్ష్మి అమలు తర్వాత మహిళా ప్రయాణికులు బాగా పెరిగారు. కండక్టర్ టికెట్లు జారీ చేయడం కూడా కష్టంగా ఉంది. ఈ సమస్యలకు పరిష్కారం సీటింగ్ వ్యవస్థను మార్చడమేనని ఆర్టీసీ అధికారులు భావిస్తున్నారు. ఆరు సీట్లు తొలగిస్తే.. బస్సుకు ఇరువైపులా మెట్రో మాదిరి 5 సీట్ల చొప్పున ఏర్పాటు చేస్తున్నామని అధికారులు తెలిపారు. ఇలా 10 సీట్లు ఏర్పాటు చేస్తే గతంతో పోలిస్తే రెండు సీట్లు తగ్గుతాయన్నారు. రద్దీ ఎక్కువున్న మార్గాల్లో కొన్ని బస్సులకు సీటింగ్ వ్యవస్థ మార్చామని ఆర్టీసీ గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఈడీ వెంకటేశ్వర్లు చెప్పారు.

# వీసా,మాస్టర్ కార్డ్సకు ఎదురుదెబ్బ!

న్యూఢిల్లీ,నిబంధనలు పాటించి బ్యాంకులు, ఆన్‌లైన్ పేమెంట్ సంస్థలపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొరడా ఝులిపిస్తోంది. రూల్స్ ఉల్లంఘించినందుకు చర్యలు చేపడుతోంది. వాటి లావాదేవీలపై ఆంక్షలు విధిస్తోంది. ఇటీవల పేటీఎంపై ఆంక్షలు విధించగా, ఇప్పుడు మరో చెల్లింపుల సంస్థలకు షాకిచ్చింది. %ఖుఐ%పై చర్య తర్వాత కార్డ్ చెల్లింపు గేట్‌వేలు వీసా, మాస్టర్ కార్డ్, అమెక్స్, డైనర్‌లకు రిజర్వ్ బ్యాంక్ పెద్ద దెబ్బ వేసింది. కమర్షియల్ కార్డులను ఉపయోగించి విక్రేతలకు చెల్లింపులు చేయడాన్ని ఆర్‌బిఐ ఇటీవల నిషేధించింది. అయితే రిజర్వ్ బ్యాంక్ ఈ నిషేధం ఎందుకు విధించిందనే దానిపై స్పష్టమైన సమాచారం రాలేదు. మీడియా నివేదికల ప్రకారం.. కేవైసీ లేని వ్యాపారులకు ఈ కంపెనీల కార్డుల ద్వారా చెల్లింపులు జరుగుతున్నాయని రిజర్వ్ బ్యాంక్ గుర్తించింది. అయితే ఇప్పటికీ కార్డుల ద్వారా చెల్లింపులు జరుగుతున్నాయి. కొన్ని పెద్ద లావాదేవీల్లో మోసం, మనీలాండరింగ్ జరిగినట్లు ఆర్బీఐ అనుమానిస్తోంది. ఇలాంటి ఆరోపణల కారణంగా పేటీఎంపై కూడా బ్యాంక్ చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే. మార్చి 1 నుంచి పేటీఎం బ్యాంకు లావాదేవీలు నిలిచిపోతాయి. ప్రస్తుతం యూపీఐ చెల్లింపు ప్లాట్‌ఫారమ్ ఈడీ విచారణను ఎదుర్కొంటోంది. కేవైసీని అనుసరించని చిన్న వ్యాపారులు చేసే లావాదేవీలపై ఆర్బీఐ చర్యలు చేపడుతోంది. దీని తరువాత, కొన్ని ఫిన్‌టెక్‌లు అటువంటి లావాదేవీలను నిలిపివేయడం గురించి ఆలోచించవలసి ఉంటుంది. వాస్తవానికి, %జతీవ౦,ఖుఐ, చీశ్దితీశీనివతీ% వంటి యాప్‌లు కస్టమర్‌లు కార్డ్ ద్వారా ఛార్జీని చెల్లించడానికి అనుమతిస్తాయి. సాధారణంగా వ్యాపారాలు నెట్ బ్యాంకింగ్ లేదా %=ు+ూ% వంటి ఆర్బీఐ నుండి బల్క్ బదిలీ ద్వారా చెల్లింపులు చేస్తాయి. కార్డ్ల ద్వారా వ్యాపార విక్రేతలకు చెల్లింపులు చేసే ప్రక్రియను అభివృద్ధి చేసిన ఫిన్‌టెక్, కార్డ్ నెట్‌వర్క్‌లు తప్ప ఈ రంగంలో కార్డ్ చెల్లింపులు సాధారణంగా ఉపయోగించడం ఉండదు. ఫిన్‌టెక్ విక్రేతలు, ఎన్‌క్యాష్, పేమేట్ వంటి సరఫరాదారులు చెల్లింపు వంటి వ్యాపార అవసరాలను దృష్టిలో ఉంచుకుని చెల్లింపు సౌకర్యాలను అందిస్తారు.

# జమ్మూ కాశ్మీర్ లోనూ చేజారిన మిత్రపక్షం!!

న్యూఢిల్లీ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇండియా కూటమి ఏర్పాటైన విషయం తెలిసిందే. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ ఒక్కొక్క పార్టీ కూటమి నుంచి వైదొలుగుతున్నాయి. ఇప్పటికే కూటమిలో ప్రధాన పార్టీలు కీలక సమావేశాలకు డుమ్మా కొడుతున్నాయి. ఇటీవల మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి మనువడు కాంగ్రెస్ పార్టీకి షాక్ ఇస్తూ బీజేపీలో చేరారు. ఆయన దారిలో పలువురు కీలక నేతలు బీజేపీలో చేరేందుకు సిద్ధమయ్యారు. ఇక ఆమ్ ఆద్మీ కూడా కూటమిని విస్మరించి లోక్ సభ ఎన్నికలపై గురి పెట్టింది. తాజాగా కూటమికి మరో మరో ఎదురుదెబ్బ తగిలింది. నేషనల్ కాన్ఫరెన్స్ రాబోయే ఎన్నికల్లో ఒంటరిగా వెళ్లాలని తన నిర్ణయాన్ని ప్రకటించింది. ఇతర రాజకీయ పార్టీలతో పొత్తు పెట్టుకోకుండా నేషనల్ కాన్ఫరెన్స్ తన మెరిట్‌తో ఎన్నికల్లో పోటీ చేస్తుందని పార్టీ నేత ఫరూక్ అబ్దుల్లా స్పష్టం చేశారు. "సీట్ల భాగస్వామ్యానికి సంబంధించినంతవరకు, నేషనల్ కాన్ఫరెన్స్ తన సొంత బలంతో ఎన్నికల్లో పోటీ చేస్తుందని స్పష్టం చేయాలనుకుంటున్నాను. దాని గురించి రెండు అభిప్రాయాలు లేవు. ఇకపై దీనిపై ఎలాంటి ప్రశ్నలు ఉండకూడదు" అని %వీతీ% అబ్దుల్లా ఈ సందర్భంగా స్పందించారు. మూడు సార్లు మాజీ జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి, భారతదేశ కూటమికి బలమైన వోటర్. ప్రతిపక్ష కూటమి అయిన ఇండియాకు అన్ని సమావేశాలకు హాజరయ్యారు. అబ్దుల్లా తన పార్టీ ఈ ఆకస్మిక నిర్ణయం ఎందుకు తీసుకుందో వివరించలేదు. "ఈ కూటమిపై ఇకపై ఎలాంటి ప్రశ్నలు ఉండకూడదు" అని మిస్టర్ అబ్దుల్లా అన్నారు. గత నెలలో మిస్టర్ అబ్దుల్లా ఇండియా కూటమి సీట్ల షేరింగ్ ఏర్పాట్లపై ఏకాభిప్రాయం లేకపోవడం గురించి ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ కేంద్ర మంత్రి కపిల్ సిబల్ యొక్క యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ మిస్టర్ అబ్దుల్లా ఒక ఒప్పందానికి రావాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు. "మనం దేశాన్ని రక్షించాలంటే, మనం విభేదాలను మరచిపోయి దేశం గురించి ఆలోచించాలి" అని పేర్కొన్నాడు. జమ్మూ కాశ్మీర్ క్రికెట్ అసోసియేషన్‌లో జరిగిన ఆర్థిక అవకతవకలకు సంబంధించి ఇటీవలే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (%జుణ%) అబ్దుల్లాకు సమన్లు ??జారీ చేసింది. సంబంధం లేని పార్టీల వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు బదిలీ చేయడం, అసోసియేషన్ ఖాతాల నుండి వివరించలేని నగదు ఉపసంహరణల ద్వారా నిధులను స్వాహా చేశారనే ఆరోపణలున్నాయి. అయితే %వీతీ% అబ్దుల్లా సమన్లను దాటవేశారు.

# తెలంగాణ జీవధార కాళేశ్వరం..



హైదరాబాద్,ఉమ్మడి ఏపీలో గోదావరిపై నిర్మాణం జరిగింది ఒకే ఒక్క భారీ ప్రాజెక్టు శ్రీరాంసాగర్. ఉత్తర తెలంగాణ వరప్రదాయిని అంటూ ఉమ్మడిపాలకులు ఊదరగొట్టినా ఆచరణలో మాత్రం దుఃఖదాయినిగా మిగిలిపోయిందనేది చేదు వాస్తవం. శ్రీరాంసాగర్ పరిస్థితి చూసుక మురువ.. చెప్పుక ఏడువ అన్నట్టుగా తయారైంది. 112 టీసీల నిల్వ సామర్థ్యంతో జలాశయాన్ని నిర్మించి, 196 టీఎంసీలను వినియోగించుకునేలా రూపకల్పన చేస్తే ప్రాజెక్టును ప్రారంభించేనాటికే ప్రధాన జలశయం సామర్థ్యం 12 టీఎంసీలు తగ్గాయి. కాలువలన్నీ పూర్తయ్యేసరికి మరో 10 టీసీల సామర్థ్యం తగ్గింది. ఇక ఎస్సారెస్పీ స్టేజ్ 1లో అంటే ఎల్ఎండీకి ఎగువన అంటే ఎస్సారెస్పీ నుంచి కాకతీయ కాలువ 0-146 ప్రాంతాల వరకు 4,62,920 ఎకరాలు, దిగువన అంటే కాకతీయ కెనాల్ 146-284 ప్రాంతం వరకు 5,05,720 ఎకరాలు మొత్తంగా 9,68,640 ఎకరాల ఆయకట్టుకు నీరందించాల్సి ఉంది. అందులో 1/3 తరి, 2/3 మెట్టపంటలకు నీరిందించేలా ప్రాజెక్టును డిజైన్ చేశారు. కానీ ఉమ్మడి పాలనలో ఏనాడు కూడా స్టేజ్ 1లో మొత్తం ఆయకట్టులో రెండొంతుల ఆయకట్టుకు నీరందించిన దాఖలాల్లేవు. ప్రాజెక్టు చరిత్రలో వానకాలం, యాసంగి కలిపినా మొత్తంగా 9 లక్షలు దాటలేదంటే ప్రాజెక్టు దుస్థితిని అర్థం చేసుకోవచ్చు.అయినప్పటికీ ఉమ్మడి రాష్ట్రంలో దిద్దుబాటు చర్యలు చేపట్టారా? అంటే అదీ లేదు. పైగా మూలుగుతున్న నక్కపై తాటిపండు పడ్డట్టు ఉన్న ఆయకట్టుకే దిక్కులేని ఎస్సారెస్పీని ఆధారంగా చేసుకొని మరిన్ని ప్రాజెక్టులు వచ్చాయి. ఎస్సారెస్పీ మొదటి దశ ఆయకట్టుకే దిక్కు లేదంటే 1984లో ఎస్సారెస్పీ రెండో దశకు నాటి ప్రధాని ఇందిరాగాంధీ, ఎన్టీఆర్ శంకుస్థాపన చేశారు. కాకతీయ కాలువను 28 నుండి 347 కిలోమీటరుకు విస్తరణ విస్తరించింది. ఆ తర్వాత అది మూసీలో కలుస్తుంది. ముఖ్యమంత్రిగా చంద్రబాబు రెండు పర్యాయాలు 1996, 2002లో శంకుస్థాపన చేశారు. అయినా రాష్ట్ర ఏర్పాటు పనులు పూర్తికాలేదు. మరోవైపు కాలువలు సైతం నీళ్లు ఇవ్వకుండానే శిథిలావస్థకు చేరుకున్నాయి. అంతర్రాష్ట్ర ఒప్పందంలోని లోపంతో కాలువలు సిద్ధమయ్యే సమయానికి ఎగువన మహారాష్ట్ర బాబ్లీ సహా ఇబ్బడిముబ్బడిగా ప్రాజెక్టులు కట్టడంతో అసలు జలాశయంలోకి వరద రావడమే తగ్గింది. ఆ తర్వాత కాలువల నిర్వహణ లేక, నిర్మాణ లోపాలతో కాలువలన్నీ శిథిలావస్థకు చేరాయి. దీంతో అడపాదడపా వరద వచ్చిన కాలువల్లో నీళ్లు పారే పరిస్థితి లేక ప్రాజెక్టు కింద ఉన్న 14 లక్షల ఎకరాల ఆయకట్టు రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

కాళేశ్వరం ప్రాజెక్టుతో కొత్త చరిత్ర

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ప్రతిపాదిత లక్ష్యాన్ని నెరవేర్చడమే కాదు, ఆయకట్టుకు శాశ్వత భరోసా కల్పించింది కాళేశ్వరం ప్రాజెక్టునే. శ్రీరాంసాగర్‌లో నిల్వ సామర్థ్యం 112 నుంచి 90 టీఎంసీల దిగువకు తగ్గడంతో పాటు మహారాష్ట్ర నుంచి ప్రవాహాలు తగ్గిపోయాయి. గత 38 ఏండ్ల వరద అంచనా దాదాపు 25 ఏండ్లు (66 %) కరువు, 13 ఏండ్లు 34 శాతం మాత్రమే వరద వచ్చిందంటే ప్రాజెక్టు పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఈ నేపథ్యంలో కాళేశ్వరం ఎత్తిపోతల పథకం ద్వారా ఆయకట్టుకు నీటి ఢోకా లేకుండా ఉండేలా ఎస్సారెస్పీని నేడు సిద్ధం చేశారు. దాదాపు రూ.2వేల కోట్లతో ఎస్సారెస్పీ పునరుజ్జీవ కార్యక్రమాన్ని చేపట్టి పూర్తి చేశారు. ఎస్సారెస్పీకి తగినంత వరద రానిరోజుల్లో కాళేశ్వరంలో భాగంగా వరద కాలువ నుంచి శ్రీరాజరాజేశ్వర జలాశయానికి తరలించే ప్రాణహిత జలాల్ని పునర్జీవ పథకం ద్వారా వెనక్కి పంపింగ్ చేసి శ్రీరాంసాగర్ జలాశయంలో పోసేలా ప్రాజెక్టు రూపొందించారు. కాళేశ్వరం అందుబాటులోకి వచ్చే సమయానికి పునర్జీవ నిక్షేపణ కూడా రెండు దశల ఎత్తిపోతలకు సిద్ధం చేశారు. దీనితో శ్రీ రాంసాగర్‌పై భారం గురించి తగ్గుతోంది. కాళేశ్వరం ప్రాజెక్టు ఫలితంగా ఎస్సారెస్పీ నేడు గత లక్ష్యాలను చేరుకోవడమేగాక, కొత్త చరిత్రను లిఖిస్తున్నది. వరదాయిని పేరును సార్థకం చేసుకుంటున్నది.

వరదకాలువకు, మిడ్‌మానేరుకు ప్రాణాధారం

వరద రావడం తగ్గిపోతున్నా ఎస్సారెస్పీపై 1990లో ఎస్సారెస్పీ వరద కాలువకు శ్రీకారం చుట్టారు. మొత్తంగా 22 టీఎంసీలతో 2,20,000ఎకరాలకు సాగునీరివ్వాలని ప్రణాళిక సిద్ధం చేశారు. అందులో మొదటగా ఎస్సారెస్పీ వద్ద ముప్కాల్ నుంచి హెడ్ రెగ్యులేటర్ ద్వారా వరదనీటిని 43.30 గ్రావిటీ ద్వారా కోనరావుపేట పెద్దవాగుకు తరలించాలి. పెద్దవాగుపై కోరుట్ల వద్ద రిజర్వాయర్ నిర్మించాలి. అక్కడి నుంచి 66.45 దూరంలో మాన్వాడ సమీపంలోని మిడ్‌మానేర్‌కు తరలించాలి. అక్కడ రిజర్వాయర్ నిర్మించాలి. మిడ్‌మానేరు నుంచి ఎత్తిపోతల ద్వారా 63.34 దూరంలో గౌరవెల్లి గ్రామ సమీపాన సర్వీస్ రిజర్వాయర్‌కు తరలించాలి. గ్రావిటీ ద్వారా 125 దూరంలో ఆలేరుకు తరలించాలి. నాటి పాలకులు వరద కాలువ తవ్వారు.. కానీ అన్నీ మరిచారు. ఎగువ నుంచి వరద వస్తే తప్ప ప్రాజెక్టుకు మనుగడ లేదు. తెలంగాణ ఏర్పాటుకు మధ్యమానేరు, తోటపల్లి, గౌరవెల్లి రిజర్వాయర్లకు శంకుస్థాపన చేసిన పనులు పూర్తి కాలేదు. ఇవీగాక తెలంగాణ ఏర్పడేనాటికి 44 ఏండ్లలో 28.48 శాతం నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోయి, మహారాష్ట్ర బాబ్లీ, ఇతర ప్రాజెక్టులు నిర్మించి గోదావరిని దిగ్బంధించడంతో వరద మార్గం మూసుకుపోయింది. దీనితో వరద ఆధారంగా నిర్మించిన వరద కాల్వ ప్రాజెక్టే ప్రశ్నార్థకంగా మారిన దుస్థితి. కానీ కాళేశ్వరం ప్రాజెక్టుతో వరద కాలువను అనుసంధానించడంతో అది ఇప్పుడు జీవధారగా మారింది.

# మేడారం జాతరకు భారీ బందోబస్తు..

మేడారం, ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన పండుగ అయిన మేడారం జాతర. ఈ జాతరకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు తరలివస్తుంటారు. అందుకనుగుణంగానే ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తుంటుంది. ఈ ఏడాది నేర రహితంగా నిర్వహించాలని భావిస్తున్నట్లు ములుగు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ డాక్టర్ శబరీష్ మీడియాకు తెలిపారు. 20 సెక్టార్లలో నాలుగు కిలోమీటర్ల మేర జాతర నిర్వహించనున్నట్లు, ట్రాఫిక్ సజావుగా ఉండేలా ప్రత్యేక ట్రాఫిక్ వింగ్‌ని నియమించారు. జాతరలో మొదటిసారిగా పోలీసు సిబ్బంది ఎల్ అండ్ టి నుండి కొత్త సాంకేతికతను ఉపయోగించుకుంటారు. ఇది సమస్యల గురించి మేడారంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను హెచ్చరిస్తుంది. అధికారులు స్పందించడానికి, ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించేందుకు వీలు కల్పిస్తుంది. అంతేకాదు.. 500 సీసీటీవీ కెమెరాలను కూడా ఏర్పాటు చేశారు.జిల్లా ఎస్పీ మీడియాతో విషయాలు వెల్లడిస్తూ క్రైమ్ స్టేషన్ (సిసిఎస్) నుండి 500 మందికి పైగా పోలీసులకు వివిధ విధులు కేటాయించినట్లు తెలిపారు.

ఈ అధికారులు బృందాలుగా ఏర్పడి నేరాల హాట్‌స్పాట్‌లను గుర్తిస్తారు. సురక్షితమైన ఊరేగింపును నిర్ధారించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటారు. రద్దీని కంట్రోల్ చేయడానికి, భక్తుల కదలికలను గమనించడానికి ఎల్ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటు చేశారు. దేవతల రాక సందర్భంగా ఎలాంటి తొక్కిసలాట జరగకుండా క్యూ లైన్‌లను ఏర్పాటు చేశారు. ములుగులోని గట్టమ్మ దేవాలయం-మేడారం మధ్య 12 ట్రాఫిక్ సహాయ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఫిబ్రవరి 21 నుండి 24 వరకు, విఐపిలు, వివిఐపిలు ప్రార్థనలు చేయడానికి సందర్శిస్తారు. ఇద్దరు డీఐజీలు, 20 మంది ఎస్పీలు, 40 నుంచి 50 మంది



ఏఎస్పీలు, 150 మంది డీఎస్పీలు, 400 మంది సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు (సీఐలు), 900 మంది స్పెషల్ ఇన్‌స్పెక్టర్లు, 1,000 మంది సబ్ ఇన్‌స్పెక్టర్లు (ఎస్ఐలు) సహా 14,000 మంది పోలీసులు రాత్రింబవళ్లూ పని చేస్తున్నారని జిల్లా ఎస్పీ తెలియజేశారు. ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతర నిర్వహణ కోసం నూతనంగా నియామకమైన కమిటీ చైర్మన్ తో సహా 14 మంది సభ్యులు సమ్మక్క సారక్క దేవతల సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బాధ్యతలు స్వీకరించారు.. మంత్రి సీతక్క సమక్షంలో వారంతా బాధ్యతలు స్వీకరించి ప్రమాణం చేశారు.. జాతర నిర్వహణలో మా వంతు పాత్ర పోషిస్తామని ప్రమాణం చేశారు. ఉత్సవ కమిటీలో గిరిజన - గిరిజనేతరులకు అవకాశం కల్పించిన మంత్రి సీతక్క.. పార్టీలకతీతంగా జాతర సక్సెస్ లో భాగస్వామ్యం కావాలని కోరారు.. ఉత్సవ కమిటీ నియామకాన్ని రాజకీయం చేయవద్దని విజ్ఞప్తి చేశారు.

# మణిపూర్‌లో మళ్లీ చెలరేగిన హింస



మణిపూర్, మణిపూర్‌లో మళ్ళీ అల్లర్లు రాజుకున్నాయి. తాజాగా భద్రతాదళాలు, సాయుధ ఆందోళకారుల మధ్య గురువారం రాత్రి చెలరేగిన ఘర్షణలో ఇద్దరు పౌరులు మృతి చెందగా, మరో 25 మంది గాయపడ్డారు. సాయుధ ఆందోళనకారులతో ఒక హెడ్ కానిస్టేబుల్ దిగిన సెల్ఫీ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అతడిని ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఈ చర్యను ఖండిస్తూ ఆందోళనకారులు పెద్దెత్తున నిరసనకు దిగారు. మణిపూర్‌లోని చురచందాపూర్ జిల్లాలో కుకి-జో తెగలకు చెందిన ఆందోళనకారులు హెడ్ కానిస్టేబుల్ సస్పెన్షన్ నిరసిస్తూ జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈసందర్భంగా ఆందోళనకారులు ఒక బస్సుకు నిప్పంటించారు. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు భద్రతా దళాలు టియర్ గ్యాస్ షెల్స్ ప్రయోగించారు. దీంతో ఎస్పీ కార్యాలయంపై నిరసనకారులు పెద్దెత్తున రాళ్లదాడికి పాల్పడ్డారు. ఈ ఘర్షణలో ఇద్దరు పౌరులు అక్కడికక్కడే మృతి చెందగా మరో 25 మంది గాయపడ్డారు. సుమారు 400 మందికి పైగా అల్లరిమూకలు ఈ నిరసనలో పాల్గొనగా రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలు వారిని చెదరగొట్టాయి.తమ గ్రామాలపై పోలీసుల దాడులు తరచూ పెరుగుతున్నాయని కుకీ-జో తెగలు ఆరోపిస్తున్నాయి. తమ గ్రామాల రక్షణకు ఏర్పాటు చేసుకున్న వాలంటీర్లపై వారు జులుం ప్రదర్శిస్తున్నారని వారు పేర్కొన్నారు. తాజాగా జరిగిన అల్లర్లకు కూడా చురచందాపూర్ ఎస్పీ పూర్తి బాధ్యత వహించాలని కుకి-జో తెగకు చెందిన ఇండెజినెస్ ట్రైబల్ ఫోరమ్ డిమాండ్ చేసింది. సోషల్ మీడియాలో వీడియోలు వైరల్ అయిన ప్రతిసారి తమగ్రామాలపై పోలీసులు దాడులకు పాల్పడుతున్నారని వారు ఆరోపిస్తున్నారు. వారిపై ఇంతవరకూ ఎటువంటి చర్యలు తీసుకోలేదని వారు విమర్శిస్తున్నారు. విశ్రాంత సీనియర్ సూపరిం టెండెంట్ ఆఫ్ పోలీస్ కొలోనెల్ నెక్టర్ సంజెంబమ్ తనను చంపుతానని బెదిరించా రని కుకి స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ నేత తాంగటిన్లెన్ డానియెల్ మేట్ ఫిర్యాదు చేశారు. ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేసినా ఇంతవరకూ చేయలేదని ఆరోపించారు. అర్థరాత్రి ఫోన్ చేయడంతో తాను ఎత్తలేదని, దీంతో ఆ అధికారి తన ఫోన్ కు టెక్ట్ మెసేజ్ పెట్టారని తెలిపారు. "నీవు ఎక్కడ వుందీ నాకు తెలుసు.. నిన్ను చంపడానికి వస్తున్నా" అని ఆ మెసేజ్ లో హెచ్చరిం చారని పేర్కొన్నారు. 2015లో మయన్మార్ లో జరిగిన సర్జికల్ స్ట్రైక్స్ లో ఎస్పీ నెక్టర్ కీలక పాత్ర పోషించారు. ఆయన రిటైరైన తర్వాత మళ్లీ అయిదేళ్ల సర్వీసు కొనసాగిస్తూ మణిపూర్ ప్రభుత్వం ఆయనను కంబాట్ విభాగంలో సీనియర్ ఎస్పీగా నియమించింది. ఎస్పీ నెక్టర్ కీర్తి చక్ర, శౌర్యచక్ర గాలంట్రీ అవార్డులను కూడా సాధించారు.

# ఉగ్రదాడుల నుంచి గుణపాఠం నేర్వాలి

న్యూఢిల్లీ,పుల్వామా ఉగ్రదాడి జరిగి ఐదేళ్లు కావస్తోంది. అయినా పాకిస్థాన్ ఉగ్రవాదుల కార్ఖానాలను మూసేయడం లేదు. కొత్త ప్రభుత్వం అయినా ఉగ్రమూకకు అండగా నిల్వకుండా చూసుకోవాల్సి ఉంది. అంతర్జాతీయంగా అభాసు పాలవుతున్నా తన కుత్సితాలను పాకిస్తాన్ వదులు కోవడం లేదు. నాలుగేళ్ల క్రితం 2019 ఫిబ్రవరి 14న భారత సైనికులను లక్ష్యంగా చేసుకుని కశ్మీర్‌లోని పుల్వామా వద్ద పాక్‌కు చెందిన జైషే మహమ్మద్ ఉగ్రవాదులు జరిపిన ఆత్మాహుతి దాడిలో 40 మంది జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. జమ్మూ నుంచి సైనికులు శ్రీనగర్‌కు వెళ్తుండగా ముష్కరులు మాటువేసి మరి ఈ ఘాతుకానికి పాల్పడ్డారు. ఈ నెత్తుటి మరకకు నేటితో మూడేళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఉగ్రదాడిలో అమరులైన జవాన్లకు దేశమంతా అశ్రునివాళులు అర్పించింది. ఈ ఘాతుకానికి పాల్పడిన పాక్ ఉగ్రమూకలకు భారత సైన్యం సర్జికల్ స్టైక్స్ర రూపంలో గుణపాఠం చెప్పింది. అయితే మూడేళ్లు గడిచిన కూడా ఆ భయంకర సంఘటన అందరినీ కదిలించింది వేస్తోంది.'2019లో పుల్వామా దాడిలో అమరులైనవారందరి సేవలు ఎప్పటికీ గుర్తుంచుకుంటాం. జవాన్ల ధైర్య సాహసాలు ప్రతి భారతీయుడికి స్ఫూర్తిగా నిలుస్తాయి' అంటూ జవాన్లకు ఏటా నివాళి అర్పిస్తున్నాం. పాకిస్తానీ టెర్రరిస్టు గ్రూప్ జైషే మహమూద్ కు చెందిన సూసైడ్ బాంబర్ కారులో ఐఈడీతో దూసుకొచ్చి సీఆర్పీఎఫ్ జవాన్లు వెళ్తున్న బస్సును ఢీకొట్టాడు. అవంతిపుర దగ్గర జమ్మూ శ్రీనగర్ నేషనల్ హైవేపై జరిగిన ఘటనలో 76వ బెటాలియన్ కు చెందిన 40 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు వెళ్తున్న బస్సును.. 300 కేజీల పేలుడు పదార్థాలతో నిండి ఉన్న కారుతో ఓ సూసైడ్ బాంబర్ ఢీకొట్టాడు. దీంతో బస్సులో ఉన్న 40 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు అమరులయ్యారు. పుల్వామా దాడి జరిగిన కొన్ని రోజుల తర్వాత ఈ దురాగతానికి తామే బాధ్యులమని జైషే మహమూద్



ఉగ్రసంస్థ ప్రకటించుకుంది. సూసైడ్ బాంబర్ కు సంబంధించిన వీడియోను కూడా రిలీజ్ చేసింది. ఈ దాడికి పాల్పడిన వ్యక్తిని అదిల్ అహ్మద్ దార్ గా గుర్తించారు. అదిల్ స్వస్థలం పుల్వామా జిల్లా గుండీబాగ్. ఎటాక్ కు ఏడాది క్రితమే అతను జైషేలో చేరాడు. ఎటాక్ జరిగిన స్థలానికి 10 కిలోమీటర్ల దూరంలో ఇల్లు అ÷-దదెకు తీసుకున్నాడు. మారుతీ ఎకో వ్యాన్ ను రెంట్ కు తీసుకుని అదిల్ దాడికి పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది. దాదాపు 15 రోజుల తర్వాత పాకిస్తాన్ లోని ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం సర్జికల్ స్ట్రయిక్స్ చేసింది. 2019 ఫిబ్రవరి 26న ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ÷టైర్ జెట్స్ పాకిస్తాన్ బాలాకోట్ లోని జైషే ట్రైనింగ్ క్యాంప్ పై బాంబుల వర్షం కురిపించాయి. పుల్వామా ఎటాక్ సూత్రధారి, జైషే మహమూద్ కశ్మీ ర్ చీఫ్ మహమూద్ ఖరి యాసిర్ ను అవంతిపురాలోని పరిట్రాల్ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో భద్రతా బలగాలు హతమార్చాయి.

# చర్చకు ప్రభుత్వమే పలాయనమా..

హైదరాబాద్,సాగునీటిపారుదల రంగం అసెంబ్లీలో చర్చిద్దామని చెప్పి.. అందుకు సిద్ధంగా లేమని చెప్పటమేమిటని విపక్ష సభ్యులు ప్రశ్నించారు. నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చర్చకు సిద్ధంకాలేదని ఎలా చెప్తారని నిలదీశారు. నీటిపారుదల రంగంపై శ్వేతపత్రాన్ని ఏర్పాటు చేస్తామని అసెంబ్లీ ఎజెండాలో పెట్టిన చర్చకు ఎందుకు వెనకాడుతున్నారని ప్రభుత్వం నిలదీసింది. శుక్రవారం అసెంబ్లీలో బీసీ జనగణనపై చర్చ అనంతరం టీ విరామానికి వాయిదా వేశారు. ఆ సమయంలో ప్రతిపక్ష సభ్యులను స్పీకర్ చర్చలకు ఆహ్వానించారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ సభ్యులు హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, బీజేపీ నుంచి ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, సీపీఐ నుంచి కూనంనేని సాంబశివరావు, ఎంఐఎం సభ్యులు. నీటిపారుదల రంగంపై శనివారం చర్చిద్దామని ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రతిపాదించింది. అందుకు విపక్షాలు తిరస్కరించాయి. శుక్రవారం అర్ధరాత్రి వరకైనా చర్చిద్దామని పట్టుబట్టాయి. కానీ, చర్చకు ప్రభుత్వం నిరాకరించింది. శ్వేతపత్రం ప్రకటన, చర్చను శనివారం చేపట్టనున్నట్టు ప్రకటించి అసెంబ్లీని వాయిదా వేశారు.

చర్చకు ప్రభుత్వమే వెనుకాడటం ఏమిటి?

అసెంబ్లీ ఎజెండాలో పెట్టిన అంశంపై ప్రభుత్వమే చర్చకు వెనుకాడటం ఏమిటని విపక్షాలు నిలదీశాయి. శుక్రవారం కాకపోతే ఈ అంశంపై మేడారం జాతర అనంతరం 25వ తేదీ తరువాత చర్చ పెట్టాలని, అప్పటి వరకు వాయిదా వేయాలని సీపీఐ సభ్యుడు కూనంనేని సాంబశివరావు సూచించారు. కానీ, ఈ సూచనను ప్రభుత్వం పట్టించుకోలేదు. సభ్యులంతా చర్చలో పాల్గొని నీటిపారుదల రంగంపై కూలంకషంగా చర్చించేందుకు సభను శనివారానికి వాయిదా వేయాలని విప్ బీర్ల అయిలయ్య స్పీకర్‌ను చర్చించారు. అందుకు హరీశ్‌రావు అభ్యంతరం తెలిపారు. రాత్రి ఎంత సమయం అయినా చర్చిద్దామని అన్నారు. అసెంబ్లీ ఎజెండాలో పెట్టిన అంశంపై చర్చకు ప్రభుత్వానికి వచ్చిన అభ్యంతరం ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. తాము ఉదయం నుంచి చర్చ కోసం వేచి చూస్తున్నాము.బీజేపీ పక్ష నేత మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ శనివారం ఢిల్లీలో బీజేపీ జాతీయ సమావేశాలు జరుగుతున్నందున ఇప్పుడే చర్చిద్దామంటూ పట్టుబట్టారు. ఇరిగేషన్‌పై చర్చకు ఎందుకు వెనకు పోతున్నారని నిలదీశారు. మంత్రి ఉత్తమ్ ప్రిపేర్ కాలేదా? అని ఏద్దేవా చేశారు. కాళేశ్వరంపై సీబీఐ విచారణకు సిద్ధంగా ఉన్నారా? అని ప్రశ్నించారు. కాళేశ్వరంపై సీబీఐ విచారణను గతంలో సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నేత హైకోర్టులో కేసు కూడా వేశారని అన్నారు. సీబీఐకి ఇవ్వడానికి ఇప్పుడు ఎందుకు వెనక్కి వెళుతున్నారని నిలదీశారు. అయితే ఎంఐఎం సభ్యుడు జాఫర్ హుస్సేన్ మాత్రం శనివారం చర్చిద్దామని, సభను వాయిదా వేయాలని నిర్ణయించారు. దీంతో సభను స్పీకర్ శనివారం ఉదయం 10 గంటలకు వాయిదా వేశారు.మంత్రి వ్యాఖ్యలు రికార్డుల నుంచి తొలగించాలి.సభలో లేని ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి



తొలగించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. అప్పటివరకు నీటిపారుదల రంగంపై చర్చలో తమ అభిప్రాయాన్ని చెప్పబోమని తేల్చి చెప్పారు. దీంతో మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగిస్తామని స్పీకర్ తెలిపారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు రేవంత్‌రెడ్డి సీఎంను కాల్చిపారేయాలని, ఊరి తీసినా తప్పు లేదంటూ అభ్యంతరకరంగా మాట్లాడారని, వాటి గురించి ఏ సమాధానం చెప్తారని హరీశ్‌రావు నిలదీశారు.

# హైదరాబాద్‌లో కొత్త జాతి కుక్కలు కనిపిస్తున్నాయి



హైదరాబాద్, తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో హైదరాబాద్‌లో వీధికుక్కల దాడి అంశాన్ని లేవనెత్తారు ఏఐఎంఐఎం ఫ్లోర్ లీడర్ అక్బరుద్దీన్ ఒవైసీ. ఆయన ప్రసంగిస్తూ, "హైదరాబాద్‌లో కొత్త జాతి కుక్కలు కనిపిస్తున్నాయి. అవి ప్రజలపై దాడి చేస్తున్నాయన్నారు." నగరంలో వీధికుక్కల దాడి వల్ల చిన్నారులు చనిపోతున్నారని, వాటి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఒవైసీ కోరారు. నగరంలోని పలు ఘటనల తర్వాత అక్బరుద్దీన్ ఒవైసీ ఈ ప్రకటన చేయడం మరోసారి చర్చనీయాంశమైంది. తాజాగా శంషాబాద్‌లో ఏడాదిన్నర చిన్నారిని వీధికుక్కలు కొరికి చంపాయన్నారు. గత నెలలో, మణికొండ శ్రీనివాసనగర్ కాలనీలో మరో సంఘటన జరిగిందని గుర్తు చేశారు. తన తల్లితో కలిసి కిరాణా షాపుకు వెళ్లిన ఒక పిల్లవాడిని వీధికుక్కలు గాయపరచాయన్నారు. డిసెంబరులో, దిల్‌సుఖ్‌నగర్‌లో జరిగిన ప్రత్యేక సంఘటనలో ఒక బాలుడు వీధికుక్క దాడితో తీవ్రంగా గాయపడ్డాడని వివరించారు. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో వీధికుక్కల దాడి నేపథ్యంలో అక్బరుద్దీన్ ఒవైసీ తెలంగాణ అసెంబ్లీలో ఈ అంశాన్ని లేవనెత్తారు. ప్రభుత్వం హైదరాబాద్‌లో వీధికుక్కల దాడులను తక్షణమే నిరోధించాలన్నారు. నగరంలో పలుమార్లు వీధికుక్కల దాడులు జరుగుతున్నా సమస్య పరిష్కారానికి పటిష్టమైన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. నగరంలోని అనేక ప్రాంతాల్లో వీధికుక్కల సంఖ్య పెరుగుతూ.. నివాసితులకు ముప్పు కలిగిస్తోందని వివరించారు. వేసవి కాలం సమీపిస్తున్నందున, పెరిగిన ఉష్ణోగ్రతల కారణంగా కుక్కలు మరింత రెచ్చిపోయే అవకాశం ఉందని, ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరుగకుండా ముందుగానే నివారించడానికి సంబంధిత అధికారులు శరవేగంగా చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై ప్రభుత్వం తక్షణమే స్పందించి సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

## వరకట్న వేధింపులకు వివాహిత బలి

హైదరాబాద్,కాలం మారుతున్నా.. వరకట్నం కోసం వేధించేవారు మాత్రం అస్సలు మారడం లేదు. రోజుకో ఎక్కడో చోట వరకట్న వేధింపులకు ఆడబిడ్డల ప్రాణాలు బలైపోతున్నాయి. ఎన్ని చట్టాలు వచ్చినా.. ఎంత అవగాహన తీసుకొచ్చినా ధనదాహంతో అమాయకుల ప్రాణాలను బలి తీసుకుంటున్నారు.వరకట్న వేధింపులు భరించలేక వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం రేపుతోంది. హైదరాబాద్?లోని గాజులరామారంకి చెందిన అభిలాష్, అమరావతి దంపతులకు 2019లో వివాహం జరిగింది. వివాహ సమయంలో రూ.4 కోట్లు కట్నం ఇచ్చి పెళ్లి చేశారు. అర కేజీ బంగారం, 2 కేజీల వెండి వస్తువులు, రూ. 10 లక్షల నగదు, హయత్ నగర్‌లో రూ. 3 కోట్ల విలువ చేసే ఫ్లాటు కట్నం కింద ఇచ్చారు.ఈ కట్నం సరిపోలేదని అత్తింటి వారు అమరావతిని వేధించారు. దీంతో అత్తింటి వేధింపులు తట్టుకోలేక అమరావతి సూసైడ్ లెటర్ రాసి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. తన చావుకు భర్త, అత్తమామలే కారణమని రాసి ఆత్మహత్య చేసుకుంది. అయితే వివాహిత రాసిన సూసైడ్ నోట్ కంటతడి పెట్టిస్తోంది. తన పిల్లలను అనాథ ఆశ్రమంలో చేర్పించాలని కోరింది. ఈ ఘటనతో గాజులరామారంలో విషాదచాయలు అలుముకున్నాయి. అమరావతి సోదరుడి ఫిర్యాదు మేరకు అభిలాష్‌తో పాటు అతడి తల్లిదండ్రులపై పోలీసులు కేసు నమోదు చేశారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com